విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 25, ఆగస్టు 2023

మహానంది పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

- ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో రిలే దీక్షలు
- 3వ రోజు దీక్షలను ప్రారంభించిన సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు

విశాలాంధ్ర - నంద్యాల : మహానంది పాత్రికేయులపై పెట్టిన అక్రమకేసులకు నిరసనగా ఎపియుడబ్లుజె ఆధ్వర్యంలో నంద్యాల కలెక్టరేట్ ఎదుట పాత్రికేయులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు 3వ రోజుకు చేరుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలను సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్నలు ప్రారంభించారు. వీరికి సాగునీటి సాధన సమితి నాయకులు బొజ్జా దశరథరామిరెడ్డి, సుధాకర్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ వామపక్ష పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాజునాయుడు, మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లయ్య తదితరులు మద్దతు పలికారు. 3వ రోజు దీక్షలో విజయ్, బాలునాయక్, శరత్, చోటాసింగ్, నిరంజన్, హిదయతుల్ల, గోపాల్, హరి, నాగరాజు, పవన్, గౌస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎపియుడబ్లుజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యాం సుందర్ లాల్, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మధుబాబు, చలంబాబులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ నేతలు పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నారన్నారని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలన్నారు. ఇప్పటికైనా విలేకరులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపియడబ్లుజె సలహాదారు కనక రాజు, జిల్లా కార్యదర్శి ఉస్మాన్ భాష, ఆర్గనైజింగ్ కార్యదర్శి సాయివర్మ, నాయకులు రమణా రెడ్డి, ప్రదీప్, చల్లా మధు తదితరులు పాల్గొని మద్దతు పలికారు. 3వ రోజు దీక్షలను ప్రముఖ న్యాయవాది తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీ రామచంద్రరావు టిడిపి నాయకులు బుగ్గరాముడులు దీక్షలను విరమింపజేశారు.

సీపీఐ జీపు జాతను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : ఈనెల 28, 29 తేదిలలో బనగానపల్లి, ఆళ్లగడ్డ, నియోజకవర్గాలలో సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టే జీపు జాతను జయప్రదం చేయాలని నంద్యాల జిల్లా ఏఐటియుసి ఆర్గనైజర్ సెక్రెటరీ శివ బాలకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ సిపిఐ పార్టీ చేపట్టిన బస్సు యాత్ర అనుబంధంగా జీపు జాతను రెండు నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్నామన్నారు. 28వ తేదీ ఉదయం 9 గంటలకు బనగానపల్లిలోని పెట్రోల్ బంక్ సర్కిల్ నుండి జీపు జాత ప్రారంభమై అవుకు మీదుగా కొలిమిగుండ్లకు చేరుకుంటుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు హాజరవుతారన్నారు. పేద బడుగు బలహీన వర్గాలు రైతులు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు జీపు జాతను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సిపిఐ నాయకులు కార్యకర్తలు సానుభూతి పరులు అభిమానులు మహిళలు కర్షకులు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో మండల సిపిఐ కన్వీనర్ సూర్యనారాయణ, ఏఐటీయూసీ మండల కార్యదర్శి జి.రామకృష్ణ, నియోజవర్గ అధ్యక్షులు జి.కుళాయి స్వామి పాల్గొన్నారు.

టిప్పర్ ట్రాక్టర్ ఢీ..ఒకరు మృతి, ఒకరికి గాయాలు

విశాలాంధ్ర - బనగానపల్లి: ఆగి ఉన్న ట్రాక్టర్ ను టిప్పర్ అతివేగంగా వచ్చి ఢీకొనడంతో ఒకరు మృతి ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసు కుంది.పోలీసులు తెలిపిన వివరాల బనగానపల్లె పట్టణ శివారులోని అవుకు రహదారిలో ట్రాక్టర్ ఆగి ఉండగా టిప్పర్ అతివేగంగా వచ్చి ఢీకొన డంతో కోవెలకుంట గ్రామానికి చెందిన షేక్అమీర్ భాష,వయసు 38 సంవత్సరాలు మృతి చెందడం జరిగింది.ఒకరికి తీవ్రగాయాలయ్యాయి.బనగా నపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి శవ పంచనామ నిర్వహించారని పేర్కొన్నారు.

మల్లన్న సేవలో మంత్రి కొట్టు సత్యనారాయణ

విశాలాంధ్ర - శ్రీశైలం : ప్రముఖ శైక్షేత్రమైన శ్రీశైలం మహా క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను ఉప ముఖ్యమంత్రి,దేవాదాయ శాఖ మంత్రి అయినా కొట్టు సత్యనారాయణ కుటుంబ సమేతంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని సేవించుకున్నారు వీరికి ఆలయ రాజ గోపురం వద్ద ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు అనంతరం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు అమ్మవారి ఆశీర్వచనమండపంలో ఆలయ అర్చక వేద పండితులు మంత్రిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందించారు.

చీటింగ్ కేసు నమోదు

విశాలాంధ్ర - బనగానపల్లి: బనగానపల్లి సర్కిల్ పరిధిలోని నందివర్గం పోలీస్ స్టేషన పరిధిలోని రామతీర్థం గ్రామానికి చెందిన ఎం రాముడు అతని కుమారుడు మణికంఠ నాయుడు ఫిర్యాదు మేరకు చీటింగ్ కేసు నమోదు చేసినట్లు నందివర్గం ఎస్సై రామానుజన్ రెడ్డి పేర్కొన్నారు. వివరాలు మెరకు మణికంఠ నాయుడు సికింద్రాబాద్ లో టిసి ఎగ్జామ్ రాసి బయటికి రాగా ఉపేంద్ర మరియు గౌతమ్ పరిచయం చేసుకుని 10 లక్షల రూపాయలు కడితే ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి అడ్వాన్సుగా 5,41,486 రూపాయలు తీసుకొని ఉద్యోగం వచ్చిందని చెప్పి ఉత్తరపు కాపీ తెచ్చి మరొక 2,55,000రూపాయలు ఫోన్‌పే ద్వారా వేయించుకున్నట్లు తరువాత ఎటువంటి ఉద్యోగం రాక వారిని అడిగిన స్పందించకపోవడంతో మోసపోయావని గ్రహించి రామతీర్థం గ్రామానికి చెందిన మరికొందరి తొ డబ్బులు తీసుకొని మోసం చేశారని అందరి దగ్గర మొత్తం కలిపి 14 లక్షల81 వేల 486 రూపాయిలు వసూలు చేసి ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేశారని ఎం రాముడు ఫిర్యాదు మేరకు హైదరాబాద్ కు చెందిన ఉపేంద్ర మరియు గౌతమ్ పై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్టు తెలిపారు.

బస్సుయాత్రను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర - బనగానపల్లె : రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం విభజన హామీల కోసం ప్రత్యేక హెూదాకై పోలవరం నిధుల కోసం రాయలసీమ ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ కోసం రాష్ట్రంలో దేశంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై దళితులపై దాడులు మహిళలపై దాడులను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 17. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ వద్ద ప్రారంభమై సెప్టెంబర్ 8వరకు సీపీఐ తలపెట్టిన బస్సు యాత్ర విజయవంతం కావాలని కోరుతూ బనగానపల్లె పట్టణంలో పోస్టర్లు అతికించి ప్రచారం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, సీపీఐ నాయకులు శివ నాగయ్య కార్యకర్తలు భాస్కర్ రెడ్డి, వేణు పాల్గొన్నారు.

చెంచుల అభివృద్ధికి సమగ్ర సర్వే...

విశాలాంధ్ర - నంద్యాల : కల్లెక్టరేట్లోని వైఎస్ఆర్ సెంటినరీ హాలు నందు ఐ.టి.డి.ఏ. శ్రీశైలం పరిధిలో నంద్యాల జిల్లాలలోని చెంచు గిరిజన గూడెం లలో చెంచు గిరిజనుల మౌలిక వసతుల సర్వేపై నంద్యాల జిల్లాలలోని ఐ.టి.డి.ఏ. శ్రీశైలం పరిధిలోని మొత్తం 14 మండలాల ఎంపిడిఓలు, సచివాలయ సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్ లతో సమీక్షా సమావేశము జరిగింది. ఈ సందర్బంగా ఐ.టి.డి.ఏ. ప్రాజెక్ట్ అధికారి డా. బి.రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లా చెంచు గిరిజన గూడెంలలో మౌలిక వసతులపై ఒక రోజు శిక్షణ, సమగ్ర సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే త్వరితగతంగా ఆగస్టు నెల చివరి నాటికీ పూర్తి చేయాలని వారికి సూచించారు. ఈ సమావేశములో సహాయ ప్రాజెక్ట్ అధికారి ఎ.సురేష్ కుమార్, ఐ.టి.డి.ఏ. ప్రాజెక్ట్ మేనేజర్ నాయక్ రవీంద్ర పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : వాల్మీకి బోయలను ఎస్సీ జాబితాలో చేర్చాలని వీఆర్పీఎస్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.రామకృష్ణ, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గోవింద నాయుడు అన్నారు. గురువారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో వాల్మీకిల పోరుబాట కార్యక్రమం టైలర్ రాముడు,చంద్ర ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమం లో పాల్గొన్న వారు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 8 శాతం ఉన్న బోయలను ఎస్టీ జాబితాలో చేర్చి,వాల్మీకి మహర్షి పేరుతో గురుకుల విశ్వవిద్యాలయం,అలాగే విగ్రహ నిర్మాణం, ఫెడరేషన్ తో అనుసంధానం చేసి సబ్సిడీ రుణాలను అందివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య, టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర నాయక్, డోన్ టీడీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్,కౌన్సిలర్ అంజి,రామకృష్ణ,లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

గోరుకల్లు రిజర్వాయర్ పై తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు

విశాలాంధ్ర - నంద్యాల : గోరుకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణ, నిర్వహణపై పలు అనుమానా లున్నాయని వెంటనే ప్రభుత్వ యంత్రాంగం గోరుకలు రిజర్వాయర్ పై తక్షణ రక్షణ చర్యలు చేపట్టి ప్రజలకు భయాందోళన నుండి కాపాడే ప్రయత్నం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ లు డిమాండ్ చేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూగోరుకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో 261.5 మీటర్ల గరిష్ట స్థాయిలో 12.44 టి.ఎం.సీ లో నీటిని నిలువ ఉంచడానికి డిజైన్ చేశారని, రిజర్వాయర్లో నీటిని నింపే గరిష్ట స్థాయి పైన నీటి అలల తాకిడిని తట్టుకునే వెసులుబాటు కోసం రిజర్వాయర్ బండ నిర్మాణం చేపట్టాల్సి ఉందని, అందుకోసం రిజర్వాయర్ ను 265.6 మీటర్ల స్థాయిలో రివిట్మెంట్ తో కూడిన బండ్ నిర్మాణం చేపట్టడానికి ప్రాజెక్టు డిజైన్ చేశారని, కానీ రిజర్వాయర్ బండ్ నిర్మాణం అసంపూర్తిగా 261 మీటర్ల వరకు మాత్రమే పాలకులు చేశారన్నారు. గోరుకల్లు ప్రాజెక్టు పరిరక్షణకు మిగిలిన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ, ఆ నిర్మాణ పనులను జి.వో. నెం 365 తేది 8.7.2020 ద్వారా నిలుపుదల చేయడమే కాకుండా మరి 5 సంవత్సరాల వరకు నిర్మాణాలు చేపట్టకుండా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ అంశాలపై ప్రభుత్వం సమగ్ర సాంకేతిక నివేదికను విడుదల చేయాలని, అదే సందర్భంలో ఈ ప్రాజెక్టు మరమ్మతులకు సాంకేతిక నిపుణులను పంపి ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించి, తక్షణమే పనులు మొదలుపెట్టాలని, పూర్తి స్థాయి బండ్ నిర్మాణం తక్షణమే చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

చినుకు పడదు.. నేలతడవదు

- పెట్టుబడి పోయే.. కన్నీరు మిగిలే
- వర్షం కోసం రైతన్న ఎదురుచూపు

టాంకర్లతో నీటిని పారించుకుంటున్న రైతన్న

విశాలాంధ్ర - అవుకు : మండలంలో వర్షాలు పడక తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో చినుకు పడక నేలతడవక రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మండలంలో ఖరీఫ్లో వర్షాధారంగా మినుము, మొక్కజొన్న, ఆముదము, కంది, సజ్జ, పత్తి, కొర్ర,మిరప మొదలగు పంటలను సాగు చేశారు. అయితే సకాలంలో వర్షాలు పడకపోవడంతో పంటలకు నీరు అందక ఎండిపోతున్నాయని రైతుల వాపోతున్నారు. జూన్ నెలలో 44 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 92 మిల్లీమీటర్ల నమోదు కాగా, జూలై నెలలో 84 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 35 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, ఆగస్టు నెలలో 93 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 14 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది అని అధికార ఘనంగాల ద్వారా తెలుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో చేతికొచ్చిన పంటను కాపాడుకునేందుకు మండలంలోని చెన్నంపల్లి రైతు ట్యాంకర్ ద్వారా నీటిని తీసుకువచ్చి పంటలకు పారించుకుని పంట ను కాపాడుకుంటుండగా కొండమీది గ్రామాలలో పంటలను పశువులకు వదిలేశారు. ఏది ఏమైనా వేలాది రూపాయలు ఖర్చు చేసి పంటలు వేస్తే వర్షాలు రాకపోవడంతో రైతన్న తీవ్రంగా నష్టపోయాడని చెప్పాలి. పెట్టుబడులు పోయి కన్నీళ్లు మిగిలాయని రైతన్నలు వాపోతున్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్నలు కోరుచున్నారు.

మున్సిపాలిటీ పరిధిలో సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మున్సిపాలిటీలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే బ్రిజేంద్రారెడ్డి ఆదేశించారు. గురువారం విజయ పాల డైరీ చైర్మన్ రెడ్డి తో కలిసి ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలు తెలిపిన పలు సమస్యలు, పూర్తి చేయవలసిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై సచివాలయం సిబ్బంది మరియు కౌన్సిలర్లు, వైఎస్సార్సీపీ నాయకులతో మున్సిపాలిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు తెలిపిన పలు సమస్యలు డ్రైన్లు, రోడ్లు, విద్యుత్ లైన్లు పలు అంశాలపై అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ వైస్ ఛైర్మన్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ ఏడవ సచివాలయ పరిధిలోని ఓం శాంతి పక్క వీధి, మరియు పాత మస్జీద్ నుండి ఉర్దూ స్కూల్ వరకు సిసి రోడ్ నిధుల ద్వారా చేపట్టాలని కోరారు. పట్టణంలోని ఈద్గా నందు రోడ్ ఏర్పాటు చేయాలన్నారు. పట్టణంలో ముస్లిం సోదరుల వివాహ కార్యక్రమాలు నిర్వహించుకొనేదానికి ఇదివరకు ఉన్న షాదీఖాన అధ్వాన్నంగా ఉండడం వలన పేద ముస్లింలు వివాహాలు చేసుకునేదానికి ఇబ్బందులు పడుతున్న తరుణంలో దాని అభివృద్ధి త్వరితగతిన చేయాలని ఛైర్మన్ ,కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో తడి, పొడి చెత్త సేకరణ కొరకు నూతన వాహనాలను ఎమ్మెల్యే గంగుల నాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రామలింగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, సురేంద్రనాథ్ రెడ్డి, కౌన్సిలర్లు గొట్లూరు సుధాకర్ రెడ్డి, మాదం చెన్నయ్య, కోఆప్షన్ సభ్యులు రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి అందరూ సహకరించాలి

- ప్రోటోకాల్, బిల్లుల చెల్లింపు పై నిలదీత

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల అభివృద్ధిలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కీలకమని అందరూ ఐక్యంగా ఉండి మండల అభివృద్ధికి పాటుపడాలని ఉమ్మడి కర్నూలు జిల్లా జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరం నందు ఎంపీపీ నాగవేణి ఆధ్వర్యంలో మండల సర్వే సభ్య సమావేశాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాల్గొన్నారు. ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. తన భర్త అప్పులు చేసి సిసి రోడ్లు వేసి 3సం రాలైనా బిల్లులు చెల్లించలేదని అధికారుల తీరుపై అబ్దులాపురం సర్పంచ్ మోహనలక్ష్మి మండిపడ్డారు. అభివృద్ధి పనులు,సమావేశాలలో అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని తగిన చర్యలు తీసుకోవాలని గోరుమానిపల్లి ఎంపీటీసీ పులి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గతంలో కొలిమిగుండ్ల మండల తహసిల్దారుగా పనిచేసిన ఓ అధికారి అసైన్మెంట్ కమిటీ ఆమోద ముద్ర లేకుండానే అక్రమాలకు పాల్పడి ఆన్లైన్ చేసి భూపట్టాలిచ్చారని, విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని మీర్జాపురం సర్పంచ్ లాయర్ మహేశ్వర్ రెడ్డి ప్రస్తావించారు. అనంతరం జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధికి అందరూ పాటుపడాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చూడాలన్నారు. గడపగడప కార్యక్రమంలో పలు సమస్యలు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. సభ్యులు సభలో తీసుకువచ్చిన సమస్యల పనులను అధికారులు పరిష్కరించాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ రఫీ, మండల ఉపాధ్యక్షులు ఎస్వీ కృష్ణారెడ్డి, సర్పంచులు ఈశ్వరయ్య, కంబగిరి స్వామి,లక్ష్మీనారాయణ, రాజారెడ్డి ఎంపీటీసీలు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ రసూల్ ను పరామర్శించిన బీసీ రాజారెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణానికి చెందిన ముల్లా అహమ్మద్ ఉసేన్ కుమారుడు మోటార్ సైకిల్ ప్రమాదంలో త్రీవంగా గాయపడి కర్నూలు లోని ఓ ప్రైవేటు ఆసుపత్రి ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలిసిన వెంటనే బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి గురువారం ఉదయం ఆసుపత్రికి వెళ్లి అబ్దుల్ రసూల్ ను పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆర్థిక సాయం అందజేశారు. అబ్దుల్ రసూల్ కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సంక్షేమానికి కృషి చేయండి

విశాలాంధ్ర - నందికొట్కూరు : రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు రఘురాంమూర్తి, రమేష్ బాబులు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నందికొట్కూరు పట్టణంలోని ఆత్మకూరు బస్టాండ్ లో మండ్లెం గ్రామానికి చెందిన అప్పి ఆటో స్టాండ్ ను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ జిల్లా నాయకులు రామచంద్రుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ తాలుక నాయకులు వెంకటేశ్వర్లు, సురేష్, నాగేంద్ర, సురేంద్ర, భాష, ఏఐఎస్ఎఫ్ నాయకులు వీరేంద్ర, వినోద్ పాల్గొన్నారు.

చంద్రయాన్ 3లో ఆత్మకూరు యువత

శాస్త్రవేత్త మానస

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : విజయవంతమైన మిషన్ చంద్రయాన్ 3 లో పాలుపంచుకున్న నంద్యాలజిల్లా,ఆత్మకూరు మండలానికి చెందిన ఇద్దరు సైంటిస్టులను వారి తల్లిదండ్రులు, పట్టణవాసులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆత్మకూరు పట్టణానికి చెందిన సింహాద్రి రాహుల్, కిష్టాపురం గ్రామానికి చెందిన మానస అనే శాస్త్ర వేత్తలు గత ఏడేళ్లుగా ఇస్రోలో (భారత్ అంతరీక్ష పరిశోధన కేంద్రం) లో పనిచేస్తున్నారు. ఇస్రో శాస్త్రవేతలు చేపట్టిన చంద్రయాన్ 3 విజయవంతం కావటంతో యావత్ భారత్ గర్విస్తున్న సందర్బంలో మిషన్ చంద్రాయాన్ 3 మాత్రమే కాకుండా భవిష్యత్తులో ఇస్రో చేపట్టె అన్ని ప్రయోగాల్లో పాల్గోని దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చేలా ,సేవలు అందించాలని వారు పేర్కొన్నారు.

విద్యుత్ అడ్వజరి కమిటీ చైర్మన్ కు సన్మానం

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు మండల విద్యుత్ సబ్ స్టేషన్ల అడ్వజరి కమిటీ చైర్మన్ గా ఎన్నికయిన, ఎంపిపి లాలం రమేష్ ను గురువారం ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎంపిపి లను విద్యుత్ అడ్వజరి కమిటీ చైర్మన్ గా నియమించారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణీ రెడ్డి సహకారంతో విద్యుత్ అడ్వజరి కమిటీ చైర్మన్, సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. చైర్మన్ గా ఎంపిపి లాలం రమేష్ , సభ్యులు గా బోయరేవుల మాజీ సర్పంచ్ విజయ భాస్కర రెడ్డి , రఘు స్వామిరెడ్డి , బి.వి.జనార్దన్, బి.శివారెడ్డి లను నియమించారు. కొత్తగా ఎన్నికైన వీరిని వెలుగోడు సబ్ స్టేషన్ ఆవరణంలో సమావేశం నిర్వహించి, వైసీపీ నాయకులు , అర్యవైశ్య నాయకులు , విద్యుత్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. విద్యుత్ సమస్యలను అధికారుల సహకారంతో త్వరగా నెరవేస్తామని చైర్మన్ , ఎంపిపి రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏ.డి.ఇ వీరా రెడ్డి, ఏ.ఇ రవీంద్ర నాయక్, సర్పంచ్ జైపాల్ , వైసీపీ నాయకులు అంబాల ప్రభాకర రెడ్డి , రామ్మోహన్ రెడ్డి , మోత్కూర్ సుధాకర రెడ్డి , చెంచి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో బ్రెడ్ పాకెట్ల పంపిణి

విశాలాంధ్ర - డోన్ రూరల్ : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం నాడు స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో గర్భిణీలకు బాలింతలకు గైనకాలజిస్ట్ డాక్టర్ రమ్య శిల్ప బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమ్యశిల్ప మాట్లాడుతూ గర్భిణీ మహిళలకు,పేదలకు సేవ చేయ దానికి స్పూర్తి టీమ్ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు.స్పూర్తి టీం సభ్యుడు గోవిందరెడ్డి స్నేహితుడు బండి ఆత్మకూరు మండలం నారాయణ పురం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులుగా విధులు నిర్వహిస్తున్నటువంటి డాక్టర్ దినేష్ పుట్టినరోజు సందర్భంగా గోవింద రెడ్డి సహకారంతో ఈ బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ చేయడం జరిగిందని స్ఫూర్తి సేవా సమితి సభ్యులు తెలిపారు. ఆసుపత్రి వైద్యులు, జయలక్ష్మి, డోన్ బి.సి నాయకులు బాలు యాదవ్, స్ఫూర్తి సభ్యులు అంజి, రమేశ్, రామాంజి పాల్గొన్నారు.

ఏపీఎస్ ఆర్టీసీ షాపుల వేలంపాట...

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండల కేంద్రంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ నందు రెండు షాపుల కు గురువారం నందికొట్కూరు డిపో ఆర్టీసీ అధికారులు వేలంపాట నిర్వహించారు. ఈ షాపుల వేలం పాటలో మొత్తం 11 మంది పాల్గొన్నారు. వీరిలో జూపాడు బంగ్లాకు చెందిన షరీఫ్ ఒక్కొక్క షాపును 6 వేలకు అత్యధికంగా వేలంపాట పాడి రెండు షాపులను దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా ఏవో మోహన్ బాబు, సత్య నారాయణ సింగ్, డిపో మేనేజర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ షాపులను వేలం పాటలో తగ్గించుకున్న వారికి ఐదు సంవత్సరాల వరకు వారి ఆధీనంలో ఉంటుందని వారు తెలిపారు. మూడు సంవత్సరముల వరకు ఒక్కొక్క షాపుకు 600 రూపాయలు ప్రకారం ఉంటుందని వారు తెలిపారు. మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలు వరకు బాడుగ పెంచే అవకాశం ఉంటుందని వారన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ మురళి కృష్ణ, ఏపీఎస్ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు డ్రైవర్ విజయుడు తదితరులు పాల్గొన్నారు.

చంద్రయాన్-3 విజయోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలో చంద్రయాన్-3 విజయోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఆళ్లగడ్డ ప్రైవేట్ పాఠశాలల నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమిర్ భాష ఆధ్వర్యంలో పట్టణంలోని అరుణోదయ యు పి స్కూల్, విజ్ఞాన భారతి హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న ఇస్రో శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చంద్రయాన్ 3 శాస్త్రవేత్తలకు సెల్యూట్ చేసి దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచిన అబ్దుల్ కలాం విగ్రహం నుండి పాత బస్టాండ్ వరకు జాతీయ పతాకాలతో ర్యాలీగా ఇస్రోవేతలకు వందనాలు చేస్తూ ఆళ్లగడ్డ ప్రజలకు చంద్రయాన్- 3 విజయోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన భారతి స్కూల్ కరెస్పాండెంట్ శివకుమార్ ఉపాధ్యాయులు ఇమామ్ హుస్సేన్, వెంకటయ్య, రజియాబి, ఉష పాల్గొన్నారు.

Change of Name

I SHAIK MABUNNI (old name) W/o SHAIK MAHABOOB BASHA, H. No. 18-58-23, Bonthala street,Nandyal-518501,Nandyal Dist. A. P. hereby state that I have changed my name SHAIK MABUNNI (old name) TO SHAIK MABUNI (new name) and known as SHAIK MABUNI

ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - పాములపాడు : ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు బి.ఆంజనేయ తెలిపారు, గురువారం ఆయన మిట్ట కందల , కమ్మలపల్లె గ్రామ పొలాలలో కార్యక్రమాన్ని తనిఖీ చేశారు గ్రామంలో 2023-24 ఖరీఫ్ కు సంబంధించి అమలవుతున్న పథకాలైన పంట నమోదు, గ్రామీణ విత్తనోధి పథకం, జాతీయ ఆహార భద్రత మిషన్,,పొలంబడి తదితర పథకాల మీద క్షేత్ర సందర్శన చేయడమైనది, అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు 14 వారాలు జరిగే పొలంబడి కార్యక్రమంలో పాల్గొని సమగ్ర యాజమాన్య పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ పద్ధతులు, మరియు నూతన పద్ధతుయందు రైతులను భాగస్వాములుగా చేస్తూ స్వయంగా వారు నిర్ణయాలు తీసుకుంటూ నాణ్యమైన పంట ఉత్పత్తిని తీసుకోవడమే ఈ పొలంబడి ముఖ్య ఉద్దేశమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు ఈ పొలంబడిలో క్షేత్రస్థాయి సిబ్బంది కంది పంటలో మొక్కజొన్న అంతర పంటగా, ఎర్ర పంటగా ఆముదము, పంట వితే సమయంలోనే ఎండు తెగులు నివారణకు రెకోడెర్మా విరిడి 8-10/ ఏది విత్తనానికి పట్టించి వేసుకోవాలని తెలిపారు, అదేవిధంగా ఈ తెగులును తట్టుకునే రకమైన ఐ సి పి ఎల్ (87119)(ఆశా రకాన్ని) వేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు, ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని దాని వల్ల పంట రుణము, పంట నష్టపరిహారం, బీమా, పంట మద్దతు ధర తదితర ఉపయోగాలు ఉంటాయని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు షబ్బీర్ భాష, బహుళార్థక వ్యవసాయ విస్తరణాధికారి మునిషేర్, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర- పత్తికొండ: ఆదర్శ పాఠశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్ డిమాండ్ చేశారు. గురువారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కారణంగా బైపిసి గ్రూపు ను రద్దు చేయడం సరైంది కాదన్నారు.ప్రధానమైన సబ్జెక్టు ల కు ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులకు విద్యాబోధన కుంటుపడుతుందని పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నూతన కమిటీ ఎన్నిక:- ఆదర్శ పాఠశాల ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా పులి శేఖర్, కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్, గర్ల్స్ కన్వీనర్లుగా అనూష, భాగ్యలక్ష్మి, సుకన్య తో పాటు 12 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు నజీర్, మండల అధ్యక్ష ,కార్యదర్శులు సమీర్, శివ పట్టణ అధ్యక్ష ,కార్యదర్శులు వినోద్, రమేష్, నాయకులు పవన్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ బస్సు యాత్ర ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : రాష్ట్రాన్ని కాపాడుకుందాం,దేశాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో సీపీఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్1,2 తేదీల్లో కర్నూలు జిల్లాలో జరుగుతున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప పిలుపునిచ్చారు. గురువారం సీపీఐ కార్యాలయంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి సిపిఐ మండల కార్యదర్శి బిటి. చిన్నాన్న అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. దేశంలో ఉన్న దళితులు, మైనార్టీ వర్గాలకు చెందిన ప్రజలపై ప్రత్యక్ష దాడులుచేస్తుందని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి దేశంలో ఉన్న సంపదను బడా కార్పొరేట్లైన అంబానీ, ఆదానీలకు దోచిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వానికి భారీగా ఆదాయాన్ని ఇచ్చే ప్రభుత్వ రంగ సంస్థలు బిఎస్ఎన్ఎల్,ఎల్ఐసి,బ్యాంక్ లు,రైల్వే,విమానాశ్రయాలు,పోర్టులు ప్రైవేట్ పరం చేసి సంపదను కొల్లకొడుతున్నారని అన్నారు.దేశంలో బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినా, విమర్శించిన మేధావులు, మీడియా,ప్రజల పై దేశ ద్రోహం,ఉపా కేసులు బనాయించి ప్రశ్నించే హక్కులను కాలరాస్తోన్నాడని అన్నారు. అంతేకాకుండా దేశంలో కుల,మతాలను రెచ్చగొడుతూ, మత కలహాలను సృష్టించి, గొడవలను రాజేస్తున్నాడని అన్నారు. మణిపూర్ లో గొడవలు జరుగుతున్న కనీసం కనెత్తి కూడా చూడడం లేదని అన్నారు.గత మూడు నెలలుగా అనేక అరాచకాలు,అఘాయిత్యాలు జరుగుతున్న కూడా పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు.కావున కేంద్రంలో నరేంద్ర మోడీని,రాష్ట్ర జగన్ మోహన్ రెడ్డి ని గద్దె దించేందుకు సీపీఐ ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సు యాత్రకావున జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టుల సాధన కోసం సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సు యాత్ర సెప్టెంబర్ 1,2 తేదీల్లో కర్నూలు జిల్లాలోకి ప్రవేశిస్తుందని,1 తేదీ కర్నూలు నగరంలోని పాత బస్టాండ్ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించి,2 వ తేదీ సాయంకాలం 4:00 గంటలకు పత్తికొండలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని,ఈ బహిరంగ సభకు వందలాది మంది తరలి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న, సిపిఐ జిల్లా నాయకులు భాస్కర్ యాదవ్,గోనెగండ్ల నందవరం మండల కార్యదర్శి నాగప్ప, గిడ్డయ్య,సహాయ కార్యదర్శులు సమీవుల్లా,విజయేంద్ర,రాజీవ్,మునుస్వామి,ఏఐటీయూసీ తాలూకాఅధ్యక్ష కార్యదర్శులు వీరేష్,తిమ్మా గురుడు, బజారి, జబ్బర్, వ్యవసాయ కార్మిక సంఘంనాయకులు సోమేశ్వర్ రెడ్డి,సుధాకర్, మల్లికార్జున గౌడ్,రోషన్ కాజా,నరసింహులు, శాంతప్ప, మన్సూర్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

హంద్రీనీటితో చెరువులు నింపాలి

విశాలాంధ్ర - కర్నూలు : కర్నూలు జిల్లాలో హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ప్రధాన కాలువద్వారా నీళ్లు పుష్కలంగా ప్రవహిస్తున్న నీటిపారుదల శాఖ అధికారులు జిల్లా పాలన యంత్రాంగము పంట పొలాలకు నీళ్ల వదలడం లేదని, వర్షబావ పరిస్థితుల వలన పంటలన్నీ ఎండిపోతున్నాయని వెంటనే పంట పొలాలకు నీళ్ల వదలాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాథం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి హంద్రీనివా నీటితో చెరువులకు నీళ్ల వదులుతామని ప్రకటనల తప్పా చేసింది ఏమి లేదన్నారు. రాయలసీమకు హంద్రీనివా జీవనాడి లాంటిదన్నారు.ఈ సంవత్సరం కర్నూలు జిల్లాలో వర్షాలు సకాలంలో రానందువలన పంటలు ఎండిపోతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే 106 చెరువులకు నీళ్ల వదలి పంటలను కాపాడాలని ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

4వ విడత నగదు మంజూరు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలో వివిధ సంక్షేమ పథకాల క్రింద అర్హులై ఉండి సంక్షేమ పథకాల లబ్ధి పొందని 5,305 మంది లబ్ధిదారులకు ద్వైవార్షిక 4వ విడత నగదు మంజూరు ద్వారా రూ.6.75కోట్ల రూపాయలను వారి ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. గురువారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి నవరత్నాలు ద్వైవార్షిక 4వవిడత నగదు పంపిణీలో భాగంగా అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ది పొందని రాష్ట్రంలోని 2,62,169 మంది లబ్ధిదారులకు రూ.216.33 కోట్ల రూపాయలను సీఎం జగన్ లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయు ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమాన్ని కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టరు సంజీవ్ కుమార్, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, కోడుమూరు శాసనసభ్యులు జె.సుధాకర్, జిల్లా స్థాయి అధికారులు, లబ్ధిదారుల తిలకించారు.ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి వెంకట లక్ష్మమ్మ, బీసీ కార్పొరేషన్ ఈడి (ఇంఛార్జి) జాకీర్, డిఎల్డిఓ బాలకృష్ణ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

విఓఎ లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-దేవనకొండ : సెర్ప్లో పనిచేస్తున్న విఓఎ లకు ఉద్యోగ భద్రత కల్పించాలని మండల అధ్యక్షులు పరమేష్ ,కార్యదర్శి కృష్ణవేణి లు అన్నారు.గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఎపిఎం రమేష్ కు విన్నతిపత్రం అందజేశారు.గత 24 సంవత్సరాల నుండి గ్రామీణా ప్రాంతాలలో వివిధ రకాల సేవలను అందించడం జరుగుతుందన్నారు. హెచ్ఆర్ పాలసీ ,వేతనాలను నేరుగా ఖాతాలలో జమచేయాలని ,సీనియర్ విఓఎ లకు సిసి లుగా పదొన్నతి ,వేతనం రూ.26 వేలకు పెంచాలని ,రూ.10 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని , మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేసి విఓఎ లకు పూర్తిగా ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.మునిస్వామి ,వెంకటేష్, సూరన్న,వినోద్, మిన్నళ్ళ,హుసేన్,రాణి ,మమత,ఈశ్వరి,ఉమా ,తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ: చంద్రయాన్ 3విజయవంతంగా చంద్రగ్రహముపై ల్యాండ్ కావడంతో భారత ఇస్రో శాస్త్రవేత్తలను అభినందిస్తూ గురువారం స్థానిక అబ్బాస్ నగర్ రవీంద్ర పాఠశాల విద్యార్థులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి. పుల్లయ్య మాట్లాడుతూ ఈ విజయం దేశ ప్రజలందరూ గొప్ప వేడుకలు జరుపుకునే మహెూన్నత అపురూప ఘట్టమన్నారు. ఇస్రో శాస్త్రవేత్తల కృషి అమోఘమైనదన్నారు. ఛైర్మన్ జి.వి.యం.మోహన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ఆవిష్కరణలు మానవాళికి ఉపయోగపడగలిగితే ఎంత ఖర్చుకైనా వెనుకాడకుండా ముందుకు తీసుకువెళ్లడానికి ,వాటికి గుర్తింపు రావడానికి రవీంద్ర విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ముందుంటాయన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మమతా మోహన్, వైస్ ఛైర్మన్ జి.వంశీధర్,సమన్వయకర్తలు సుధాకర్,బాలకృష్ణ,హేమలత పాల్గొన్నారు. ర్యాలీ పాఠశాల నుండి ప్రారంభమై కలెక్టర్ కార్యాలయం వరకూ సాగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ వి.రంగారెడ్డి ,జిల్లా సైన్స్ అధికారి రంగమ్మ చంద్రయాన్ 3 లో భాగస్వాములైన శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

మొక్కల మధ్య దూరం.. తెగుళ్ల ఉధృతి తక్కువ

విశాలాంధ్ర- సి.బెళగల్ : రైతులు పొలంలో మొక్కల మధ్య దూరం ఉండేటట్లు పంటలు వేసుకుంటే తెగుళ్ల ఉధృతి కూడా తక్కువగా ఉంటుందని సి బెళగల్ మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గుండ్రేవుల గ్రామంలో వరి పొలంబడి (గ్యాప్) కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ రెండో వారం నందు పొలంబడి గురించి రైతులకు క్లుప్తంగా వివరిస్తూ రైతులు ఒక చదరపు మీటరుకు 33 కుదుళ్లు ఉండేలాగా రెడ్ కలర్ రిబ్బన్ తో మార్కింగ్ వేసి చూపిస్తూ ఇలా చేయడం వలన మొక్కల మధ్య దూరం ఉండటం వల్ల పంటలో తెగుళ్ల ఉధృతి తక్కువగా ఉంటుందన్నారు.వ్యవసాయ అధికారితో పాటు ఎంపీఈఓలు వెంకటేశ్వర్లు, సోమేశ్వరి ఏ ఈ ఓ సిద్దు, జడ్పీఎఫ్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

మెప్మా అధికారిపై కౌన్సిల్లో ఆగ్రహం...

విశాలాంధ్ర- ఆదోని : ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు చైర్పర్సన్, కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకపోవడంపై గురువారం కౌన్సిల్ సమావేశ భవనంలో మెప్మా అధికారిణిపై చైర్పర్సన్ శాంత, వైస్ చైర్మన్ నరసింహులు, కౌన్సిలర్లు ఫయాజ్అహ్మద్, నాగరత్న, రఘునాథ్రెడ్డి తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కౌన్సిల్ భవనంలో టేబుల్ అజెండాతో పాటు అత్యవసర సమావేశం చైర్పర్సన్ శాంత అధ్యక్షతన జరిగింది. పట్టణంలోని అన్ని వార్డుల్లో లక్షలాది రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు ఆయా వార్డులో ప్రజలకి, ప్రతిపక్షాలకి తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని, పాత ఓవర్బ్రిడ్జి సైడ్ వాల్స్ ఏర్పాటుపై ఆర్అండ్బి అధికారులతో మాట్లాడి ప్రమాదాలు జరగకుండ చూడాలని 30వ వార్డు కౌన్సిలర్ నాగరత్న కౌన్సిల్దృష్టికి తీసుకొచ్చారు. వెంకన్నబావిలో చిన్నారులు ఈత కోసం వెళుతున్నారని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండ బావి చుట్టు ఫినిసింగ్ ఏర్పాటు చేయాలని 27వ వార్డు కౌన్సిలర్ సైదాన్బీ కోరారు.కౌడాల్పేటలోని ప్రధాన రహదారిలో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రోడ్డు వేయాలని 16వ వార్డు కౌన్సిలర్ హసీనాబాను కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు.మైనార్టీ కాలనీలో గ్రావెల్ రోడ్డు, ఖబరస్థాన్లో రోడ్డు, ఎన్టీఆర్ నగర్లో రెండు వాటర్ ట్యాంకులు, ఖాజీగడ్డలో నీటి సమస్యను పరిష్కరించాలని 40వవార్డు కౌన్సిలర్ ఫయాజ్అహ్మద్ కౌన్సిల్లో కోరారు.మున్సిపల్ మేనేజర్ భాస్కర్రెడ్డి,5వ వార్డు కౌన్సిలర్ రఘునాథరెడ్డిలు చంద్రయాన్-3 విజయవంతం కావడంతో ఇస్రో శాస్త్రవేత్తలకు, టీం సభ్యులకు కౌన్సిల్ తరుపున శుభాకాంక్షలు తెలిపారు.13 అంశాలతో పాటు 21 అంశాలతో కూడిన టేబుల్ అజెండాను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. మున్సిపల్ కమీషనర్ రఘునాథ్రెడ్డి, మున్సిపల్ ఇన్చార్జీ ఎంఈ నాగభూషణంరెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ అనుపమ, డీఈ చలపతి, రాజునాయక్, ఏఈలు రాజశేఖర్రెడ్డి, కృపాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎంపీ బుట్టా రేణుక ఈ సారైన బరిలో నిలిచేనా... ?

● ఎమ్మిగనూరుపై దృష్టిసారించిన బుట్టా

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : మాజీ ఎంపీ బుట్టారేణుక 2024 ఎన్నికలలో బరిలో నిలుస్తుందా లేదా అన్న పుకార్లు వస్తున్నాయి. 2014 ఎన్నికలలో అనూహ్యంగా కర్నూలు పార్లమెంట్ బరిలో వైసీపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన బుట్టారేణుక మాజీ కేంద్రమంత్రి కోట్ల జయసూర్యప్రకాష్రెడ్డి, బీటీ నాయుడు లపై సుమారు 24వేల ఓట్ల పైచిలుకు మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నికల బరిలో నిలిచిన అనతికా లంలోనే కర్నూలు పార్లమెంట్లో ఆమె విజయం సాధిం చడం అందరిని ఆశ్చర్యంకు గురిచేసింది. ఎన్నికలలో విజయం సాధించిన తరువాత ఆమె ప్రజలలో మమేకమై పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో తిరుగుతూ అభివృద్ధిపై దృష్టిసారించారు. ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు. తరువాత అధికార టీడీపీ పార్టీలో చేరిపోయారు. కర్నూలు పార్లమెంట్లలో మొదటి మహిళా ఎంపీగా ఎన్నికైన బుట్టా టీడీపీ ప్రభుత్వం హయాంలో తన పార్లమెంట్ పరిధి లో అధిక నిధులు తీసుకు వచ్చి అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందారు. 2019 ఎన్నికల ముందు కాంగ్రెస్లో ఉన్న కోట్ల జయసూర్యప్రకాష్రెడ్డి టీడీపీలో చేరడం ఆమెకు ఇబ్బంది కరంగా మారింది. కర్నూలు పార్లమెంట్ సీటు కోట్ల జయసూర్యప్రకాష్రెడ్డికి ఇచ్చేందుకు టీడీపీ అధినేత నిర్ణయం తీసుకోవడంతో తనకు ఎమ్మిగనూరు , ఆదోని అసెంబ్లీ సీటు అయినా ఇవ్వాలని బుట్టా టీడీపీపై వత్తిడి తీసుకురాగా అందుకు ససేమిరా అనడంతో వైసీపీలో చేరిపోయింది. ఎన్నికల ముందు వైసీపీ చేరి వైసీపీ అభ్యర్థుల విజయం కోసం కృషిచేస్తానని ఆపార్టీ నేత వైఎస్ జగన్మోహన్రెడ్డి వద్ద హామీ ఇచ్చింది. అధికారం వస్తే తనకు ఏదైనా పదవి వస్తుం దని అప్పుడు ఆశించింది . కానీ నాలుగున్నర సంవత్సరం అయినా నేటికి ఎటువంటి పదవి ఆమెను వరించలేదు. 2024 ఎన్నికలలో తనకు కర్నూలు ఎంపీ సీటు వస్తుందని ఆశించినా ఇప్పటికే కర్నూలు ఎంపీ సీటు తనకే ఇవ్వాలని సిట్టింగ్ ఎంపీ సంజీవకుమార్ జగన్మోహన్రెడ్డి వద్ద ఇప్పటికే హామీ తీసుకున్నట్లు తెలుస్తుంది. బుట్టా తన పుట్టిన సొంత నియోజకవర్గం పత్తికొండ లేదా ఎమ్మిగనూరు సీటు అయినా ఇవ్వాలని అదిష్టానం ముందు ఉంచినట్లు తెలుస్తుంది. పత్తికొండ సిట్టింగ్ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తనకే సీటు ఇవ్వాలని ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి వద్ద ఇప్పటికే హామీ పొందినట్లు తెలుస్తుంది. పత్తికొండలో సీఎం పర్యటన విజయ వంతం కావడం ఆమెకు సీఎం వద్ద మార్కులు కొట్టినట్లు తెలుస్తుంది. ఇక ఎమ్మిగనూరు నియోజకవర్గం ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి వయోభారంతో ఈ సారి ఎన్నికలలో పోటీ చేయనని ఇప్పటికే ప్రకటించినా తన కుమారుడు జగన్మోహన్రెడ్డికి సీటు ఇప్పించుకునేందుకు ఆయన ప్రయత్నాలు చేస్తున్నారు. ఎమ్మిగనూరులో టీడీపీని ఢీ కొట్టాలంటే అది చెన్నకేశవరెడ్డి తప్ప ఎవరికి సాధ్యం కాదు అన్న ప్రచారం ఉంది. ఇది ఇలా ఉంటే ఇటీవల మంగళగిరి అసెంబ్లీకి బుట్టారేణుకను బరిలో దింపాలని వైసీపీ ప్రయత్నం చేసుందనే పుకార్లు ఉన్నాయి. మంగళగిరి వైసీపీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిపై నియోజకవర్గంలో వ్యతిరేఖత ఉండటమే కాకుండా బుట్టారేణుక సామాజిక వర్గం అధికంగా ఉండటం వలన మంగళగిరిలో టీడీపీ అభ్యర్థిగా బరిలో దిగనున్న యువనేత నారా లోకేష్పై పోటీ దిగుతారని పుకార్లు వచ్చాయి. వైసీపీ నాయకత్వం నారా లోకేషన్ను ఢీ కొనడానికి ధీటైన అభ్యర్థికోసం వైసీపీ అన్వేషిస్తుంది . ఏది ఏమైనా మాజీ ఎంపీ బుట్టారేణుక వైసీపీ ఏసీటు కేటాయిస్తుంది అన్న విషయంలో ఇంత వరకు ఎటువంటి నిర్ణయం జరగలేదు. అసలు వైసీపీ సీటు ఇస్తుందా లేనా అన్న విషయం కూడా ఇంతవరకు హామీ ఇవ్వక పోవడం విశేషం. అయితే 2024 ఎన్నికల బరిలో నిలవాలని బుట్టా రేణుక ఉన్నట్లు తెలుస్తుంది . వైసీపీ కాకుండా ఏపార్టీ అయినా సీటు ఇచ్చే అవకాశం ఉంటే ఆపార్టీలో చేరే అవకాశం లేకపోలేదన్న ప్రచారం ఉంది. ఎంపీ బుట్టా రేణుక పయనం ఎటు అన్న దానికి జిల్లాలో చర్చ జరుగుతుంది.

సెప్టెంబర్ 2న...
వేదావతి గర్జన సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర ఆస్పరి : సెప్టెంబర్ 2వ తేదీన ఆలూరు పట్టణంలో జరుగు వేదావతి గర్జన సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో వేదావతి గర్జన సభ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ దేశాన్ని కాపాడండి రాష్ట్రాన్ని రక్షించండి అనే నినాదంతో ఈ నెల 17 నుండి ప్రారంభమైన సీపీఐ బస్సు యాత్ర ఆగస్టు 2వ తేదీన ఆలూరు పట్టణానికి చేరుకుంటుందన్నారు. ఈ బస్సు యాత్రలో సిపిఐ జాతీయ కార్యదర్శి కే.నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కే.రామకృష్ణ తో పాటు సిపిఐ రాష్ట్ర నాయకులు కూడా పాల్గొంటున్నట్లు తెలిపారు. ఆలూరు నియోజకవర్గం సస్య శ్యామలానికై వేదావతి సముద్రాభివృద్ధికి 8 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించాలన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, ఆస్పరి మండలాన్ని ప్రాజెక్టు పరిధిలోకి చేర్చి త్రాగునీరు సాగునీరు వర్తింపచేయాలని, దేవనకొండ మండలంలో సమీకరణ పనులను చేపట్టాలని, ఆలూరు పట్టణంలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని

పోస్టర్లను విడుదల చేస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

విధాలుగా ఉపయోగపడే విధంగా ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మధ్యలేని శెట్టి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు భూపేష్, సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటియుసి తాలూకా అధ్యక్షులు శివ, నాగరాజు, మల్లికార్జున, ఓబులేసు, బండయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులు పూర్తిచేయండి

▶ ఇసుక , మద్యం అక్రమవ్యాపారం కట్టిపెట్టి- రైతులను ఆదుకోండి
▶ దొంగ ఓట్లు పై పార్టీశ్రేణులు అప్రమత్తంగా ఉండాలి... టీడీపీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలో పెండింగ్లో ఉన్న గుండ్రేవుల, వేదవతి, ఆర్డీఎస్ ప్రాజెక్టులు పూర్తిచేయాలని, కేసీ కెనాల్ నీటిని విడుదల చేసి వర్షాభావ పరిస్థితుల కారణంగా ఇ బ్బందులు పడుతున్న రైతులను ఆదుకోవాలని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్యప్రకాష్రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జిల్లా ఇన్చార్జి ప్రభాకర్చౌదరి అన్నారు. గురువారం టీడీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బీటీ నాయుడుతో కలసి వారు పాత్రికేయుల సమావేశం నిర్వహి ంచారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్రమంత్రి బుగ్గన రాజేంద్రనాద్రెడ్డి అన్ని అబద్దాలు చెప్పడం తప్పితేచేసింది ఏమి లేదన్నారు. తెలంగాణా వారు శ్రీశైలం నీటని పెద్దఎత్తున తరలించుకుని పోతుంటే జిల్లా మంత్రులు నేతలు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. వర్షాలు లేక రైతులు వేసిన పంటలు ఎండి పోతున్నాయని, చాలా ప్రాంతాలలో తాగునీటి ఇబ్బందులు కూడా ఉన్నాయన్నారు. కేసీకి నీరు వదిలే అవకాశం ఉన్నా మంత్రులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రైతుల మీద ప్రేమ ఉంటే వెంటనే నీటిని విడుదల చేయాలని కోరారు.రైతు బరోసా కేంద్రాలు రైతులకు ఏవిధంగా ఉపయోగపడటం లేదన్నారు. ప్రభుత్వం అభివృ ద్ధి చేస్తున్నామని గొ ప్పలు చెప్పడం తప్పా చేసింది ఏమి లేదని విమర్శించారు. నాలుగున్నర సంవత్సరాల్లో ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ నేతలకు ప్రేమ ఉంటే కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడి నీటిని విడుదల చేయించాలన్నారు. రాజదాని లేకపోవడం వలన పెట్టుబడులు కూడా ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయని ఆరోపించారు.హైకోర్టు తీసుకువస్తే ఎవరూ కాదనరని, హైకోర్టుతోపాటు పరిశ్రమలు తీసుకువచ్చి, ప్రాజెక్టులు పూర్తిచేయాలన్నారు. అనంతరం టీడీపీ జిల్లా ఇన్చార్జి ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ 2024లో తిరిగి అధికారం చేపట్టాలని వైసీపీ నాయకులు ఒక కుట్రతో టీడీపీ ఓటర్లను తొలగించి, వైసీపీ వారి ఓట్లును అదనంగా చేర్చుకొని గెలవాలని కుట్ర చేస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్యంను ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. టీడీపీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి తమ ఓట్లు తొలగించకుండా చూసుకోవడమే కాకుండా దొంగ ఓట్లను కనిపెట్టాలని కోరారు. జిల్లాకు చెందిన పిట్టకదల మంత్రి బుగ్గన రాజేంద్రనాద్రెడ్డి అన్ని అబద్దాలు చెప్పడమే కాని చేసింది ఏమి లేదన్నారు. జిల్లా అధ్యక్షులు బీటీ నాయుడు మాట్లాడుతూ బుగ్గన రాజేంద్రనాద్రెడ్డి ఎమ్మిగనూరులో అన్ని అబద్దాలే చెప్పారన్నారు. ఆయన చేసిన వ్యాక్యలకు తాము సిద్దమని దమ్ముదైర్యం ఉంటే స్థలం, సమయం చెప్పాలని చర్చలకు తాము సిద్దమన చాలెంజ్ చేశారు. మంత్రి మాటలు వింటుంటే చంద్రయాన్ కూడా మేమే చేశామని చెప్పేలా ఉన్నాడని ఎద్దేవ చేశారు. ప్రజలు , కార్యకర్తలు ఈ 8 మాసాలు ఓపిక పట్టాలని ఎన్నికలలో ఈ వైసీపీ నేతలను తరిమి, తరిమి కొట్టాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో టీడీపీ నాయకులు నరసింహులు యాదవ్, కోడుమూరు ఇన్చార్జి ప్రభాకర్, సత్రం రామకృష్ణ, హనుమంతరాయచౌదరి, తిరుపాల్బాబు తదితరులు ఉన్నారు.

ఎస్ఎస్ ట్యాంక్ కాంట్రాక్టర్,అధికారులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : బసాపురం ఎస్ఎస్ ట్యాంకు నిర్మాణంలో కాంట్రాక్టర్, అధికారులు అక్రమాలకు పాల్పడగా సైడ్ సీలింగ్ కుంగిపోవడంతో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్ బాబు,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి,సిపిఐ పట్టణ,మండల కార్యదర్శిలు సుదర్శన్,కల్లుబావి రాజు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఓబి.నాగరాజు, పట్టణ కార్యదర్శి వెంకన్న, సహాయ కార్యదర్శి విజయ్, విద్యార్థి సంఘం నాయకులు దబిర్,దస్తగిరి,పుష్పరాజులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అజయ్ బాబు, లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రజలకు శాశ్వతంగా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ఉండాలని ఉద్దేశంతో గత ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించే 104 బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, మరమ్మత్తులు చేపట్టేందుకు అధిక నిధులు కేటాయించిన అధికారులు, కాంట్రాక్టర్ తో చేతులు కలిపి నాసిరకమైన పనులు చేపట్టగా సైడ్ సీలింగు కుంగిపోయిందని ఆగ్రహ వ్యక్తం చేశారు.ఎస్ఎస్ ట్యాంక్ అధ్వానంగా మారిందని నిర్వాహణ లోపాలు అడుగడుగునా దర్శనమిస్తున్న పాలకులు,అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సుమారు 25 నుంచి 30 కోట్ల వ్యాయమంతో వందకు పైగా ఎకరాలలో చెరువు నిర్మించారని, అధికారులు నిర్లక్ష్యంతో అనేక చోట్ల సైడ్ సీలింగ్కు బీట్లు ఏర్పడి కుంగిపోయిన సంఘటనలు కనిపిస్తున్నాయన్నారు. సైడ్ సీలింగ్ సిమెంటు పలకల లోపల బాగాన పది మీటర్ల లోతుకు మట్టి కూరుకుపోయిందని, దాదాపు 500 మీటర్ల కట్ట లోపలి బాగాన దెబ్బతిన్నదని, మరమ్మతులకు కోట్లు వెచ్చించాల్సిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు. ఇంత భారీ నష్టం జరుగుతున్న పురపాలక అధికారులు గుర్తించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాల క్రితం చెరువు కట్ట లోపల సిమెంట్ పలకలు జారిపోవడంతో రంధ్రాలు బయటపడుతూ వచ్చాయన్నారు. ఇటువంటి పరిస్థితులు దర్శనమిస్తున్న పాలకులు అధికారులు చూస్తూ పోయారే తప్ప పరిష్కరించే దిశలో కృషి చేసిన దాఖలాలు లేవన్నారు. 2019,2020 మధ్యకాలంలో కట్ట దెబ్బతినడంతో 20 నుంచి 25 లక్షల ఖర్చు చేసి చెరువుకట్టుకు మరమ్మతులు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కోటి 80 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించి మూడేళ్ల తర్వాత వినియోగంలోకి తీసుకొచ్చిన విషయాన్ని మరోసారి గుర్తు చేశారు. ప్రస్తుతం చెరువు నిర్మాణంలో నాణ్యత లేదని, ప్రభుత్వాధికారుల స్పందించి కాంట్రాక్టర్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న మరమ్మతుల నిర్మాణం ఎన్ని నెలలు పడతాయో తెలియలేదని ప్రజలు ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చే విధంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఎస్ఎస్ ట్యాంకును పరిశీలిస్తున్న సిపిఐ నాయకులు

జనరల్ నర్సింగ్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: ప్రభుత్వ సర్వజన వైద్యశాల లోని జనరల్ నర్సింగ్ మరియు మిడ్ వైఫరీ నర్సింగ్ కోర్స్ లకు ప్రభుత్వ సీట్ల కొరకు దరఖాస్తులను ఆహ్వానించడమైనది. కర్నూలు కాలేజీలో 60 మరియు తిరుపతి కాలేజీలో 60 సీట్లు కలవు. ప్రభుత్వ సీట్ల కోసం ఆగస్టు 23వ తేదీ నుండి సెప్టెంబర్ 20 తారీకు లోపల ఆన్లైన్లో అప్లై చేసి ప్రభుత్వ వైద్యశాల నందు సమర్పించవలెను. ప్రతిరోజు ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల లోపల దరఖాస్తులు అందజేయవలెను. ఇందుకు సంబంధించి ఆన్లైన్లో అప్లై చేయదలచుకున్న వారు wew.dme.ap.nic.in వెబ్సైట్ కు దరఖాస్తులు చేసుకోవచ్చును.

వ్యాధి నిర్ధారణ పరీక్ష కేంద్రంలో సేవలు ప్రారంభించాలి

విశాలాంధ్ర- కర్నూల్ సిటీ : కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఇటీవల నిర్మించిన వ్యాధి నిర్ధారణ పరీక్షా కేంద్రంలో సేవలు ప్రారంభించాలని ప్రభుత్వ సర్వజన వైద్యశాల పర్యవేక్షకులు డాక్టర్ వెంకట రంగారెడ్డిని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, నగర అధ్యక్షులు బీసన్నలు కోరారు.గురువారం పర్యవేక్షకుని కార్యాలయంలో ఆయనకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పేద ప్రజలకు మెరుగైన వైద్య పరీక్షలు ఉచితంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.కోట్లు వెచ్చించి నిర్మించిన వ్యాధి నిర్ధారణ పరీక్ష కేంద్రాన్ని మే4వ తేదీన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడతల రజనీ చేత ఎంతో ఆర్భాటంగా ప్రారంభించారని, ఇక్కడ ఇప్పటివరకు వైద్య పరీక్షలు నిర్వహించకపోవడం చూస్తూ ఉంటే పేద ప్రజల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా ప్రజా ప్రతినిధులకు,అధికార యంత్రాంగానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని చెప్పారు.వ్యాధి నిర్ధారణ పరీక్ష సేవలు ఆలస్యం కారణంగా స్కానింగ్,అల్ట్రా సౌండ్ స్కానింగ్,ఎక్సరే కోసం వచ్చే వందలాది మంది ఇబ్బంది పడాల్సి వస్తుందని వాపోయారు. 24, 33 లాబ్లో, సరైన వసతులు లేక రక్త పరీక్షల కోసం వచ్చేవారు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.కొంతమంది ప్రైవేట్ ల్యాబ్ నిర్వాహకులు ఆసుపత్రిలోని వార్డ్ బాయ్స్తో కుమ్మకై పర్సంటేజీలు ఇస్తూ క్యూలో నిలబడిన వారిని వారి ల్యాబ్లకు తీసుకెళ్తున్నారని ఆరోపించారు.ఉచిత వైద్య పరీక్షలు అందుతాయని ఆశతో వచ్చినా పేద ప్రజలకు నిరాశే మిగులుతుందని వాపోయారు.ఇక్కడ సౌకర్యాలు లేని కారణంగా పేదలు వైద్య పరీక్షల కోసం ప్రైవేట్ ల్యాబ్ లో వేలకు వేలు ఖర్చు చేసుకోవాల్సి వస్తుందన్నారు.వ్యాధి నిర్ధారణ పరీక్ష కేంద్రంలో వెంటనే సేవలు ప్రారంభించాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్గా ప్రత్యక్ష ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి బాబయ్య, నాయకులు చంటి, కుమారు, రాజు పాల్గొన్నారు.

15న విజయవాడలో అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావం..

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : సెప్టంబరు 15న విజయవాడలో జరుగు అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావం విజయవంతం చేయాలని అగ్రిగోల్డ్ బాధితుల సంఘం జిల్లానాయకులు మల్లిఖార్జున, రమేష్లు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని పెద్ద పార్కులో అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం జరిగింది. ముఖ్య అతిదులుగా గుంగి.రమేష్ అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి మల్లిఖార్జున మాట్లాడుతూ 9 సంవత్సరాల నుంచి ప్రభుత్వాలాపై నిరంతర పోరాటం కొనసాగిస్తూనే ఉన్నామని, అగ్రిగోల్డ్ బాధితులైన మాకు సంపూర్ణ న్యాయం జరగడం లేదన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలాన్ని వృధా చేసిందని ప్రస్తుత ప్రభుత్వం కూడా మాసమస్యను ఆరు నెలల్లో తీరుస్తామని హామీ ఇచ్చినా ఏమాత్రంపట్టించుకోవడం లేదన్నారు. ఈ సమావేశానికి ఎమ్మిగనూరు బ్రాంచ్కి సంబంధించి కోసిగి, నందవరం,మంత్రాలయం,గోనెగండ్లమండలాల నుంచి ఏజెంట్ మిత్రులు అలాగే అగ్రిగోల్డ్ సంస్థలో డబ్బులు కట్టిన అగ్రిగోల్డ్ బాధితులందరూ కూడా తరలిరావాలని కోరారు.కరపత్రం విడుదల చేశారు. శ్రీధర్ రావు, నారాయణస్వామి, మస్తాన్, వెంకటేష్, పాండురంగయ్య, మల్లేశప్ప,సత్యనారాయణ రెడ్డి,ఆదెన్నలు పాల్గొన్నారు.